https://epaper.sakshi.com

సాక్షి
ఎన్టీఆర్ జిల్లా

శుక్రవారం । 26 । జూన్ । 2026

జగన్మాత సేవలో..
ఇంద్రకీలాద్రి: దుర్గమ్మను రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత గురువారం రాత్రి దర్శించుకున్నారు. అధికారులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.



పులిచింతల సమాచారం
అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో ప్రస్తుత నిల్వ 33.1880 టీఎంసీలు. ఎగువ నుంచి ప్రాజెక్టుకు 400 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా, దిగువకు 400 క్యూసెక్కులను వదులుతున్నారు.

నిత్యాన్నదానానికి విరాళం
ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ నిత్యాన్నదానానికి విజయవాడ గవర్నర్‌పేటకు చెందిన ఎం. భారతీ, ప్రభుకుమార్ రూ. 1,01,116 విరాళాన్ని అందజేశారు.

న్యూస్‌రీల్

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

చిలకలపూడి(మచిలీపట్నం): విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఉన్నతస్థాయికి ఎదగాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచించారు. విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా వారికి నియామకపత్రాలను గురువారం ఆయన చాంబర్‌లో అందజేశారు. ఎన్‌సీసీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా గూడవల్లి గోపీకిరణ్, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా సాంఘిక సంక్షేమశాఖలో కత్తుల ఆదర్శ్‌ను, గవర్నమెంట్ టీచింగ్ జనరల్ హాస్పిటల్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా రేమల్లె రాజశేఖర్‌ను, రెవెన్యూ విభాగంలో ఆఫీస్ సబార్డినేట్‌గా తూము ప్రమోద్‌ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. కలెక్టరేట్ ఏవో ఏఎస్ఎన్ రాధిక, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభం

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు అడ్మిషన్ల కౌన్సెలింగ్‌లో భాగంగా పాలిసెట్-2026 ప్రవేశ పరీక్షలో ర్యాంకులు పొందిన వారి సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ గురువారం నుంచి మొదలైంది. పాలిసెట్ రాసిన అభ్యర్థుల సర్టిఫికెట్లను ఈ ఏడాది నుంచి ఆన్‌లైన్‌లోనే పరిశీలించి ధ్రువీకరిస్తామని పాలిసెట్-2026 ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ ఎం.విజయసారథి చెప్పారు. ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించిన వెంటనే ఆన్‌లైన్‌లోనే సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి అయినట్లుగా మెసేజ్ వస్తుందని, ఆన్‌లైన్‌లో సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ పూర్తి కాని వారు మాత్రం హెల్ప్‌లైన్ సెంటర్‌కు స్వయంగా సర్టిఫికెట్లతో వచ్చి ధ్రువీకరించుకోవాలని చెప్పారు. హెల్ప్‌లైన్ సెంటర్ వెరిఫికేషన్ ఆఫీసర్ జీవీ ఈశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పంట మార్పిడిపై ప్రత్యేక అవగాహన శిబిరాలు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): వ్యవసాయం, దాని అనుబంధ రంగాల రైతులకు సుస్థిర ఆదాయం లభించేలా ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యానపంటలు దిశగా వెళ్లడంతో పాటు పంటల మార్పిడిపై మండలాల వారీగా ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, తెలిపారు. గురువారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ఎంపీ కేశినేని శివనాథ్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయం, పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశం జరిగింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పీఎం-కిసాన్, ప్రధానమంత్రి మాతృవందన యోజన, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన తదితర కేంద్ర, రాష్ట్ర అనుసంధాన పథకాల అమలు తీరుపై సమీక్షించి, భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలామృతం ప్లస్ పోస్టర్లను ఆవిష్కరించి.. బాలామృతం కిట్లను అందజేశారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, జెడ్పీ సీఈఓ జె. అరుణ, టాటా ట్రస్టుల జిల్లా ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

సత్యదేవుని నిత్యాన్నదానానికి విరాళం

అన్నవరం: సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన అంబటి జయవేంకట చలపతి, వెంకటలక్ష్మి దంపతులు రూ.5 లక్షల విరాళాన్ని గురువారం సమర్పించారు. ఈ మేరకు చెక్కును ఈవో నల్లం సూర్యచక్రధరరావుకు అందజేశారు. ఏటా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దాతల పేరు మీద అన్నదానం చేయాలని ఆమె కోరారు.

నాడు

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దిన జగ్గయ్యపేట ఊర చెరువు(ఫైల్)

నేడు

అదే ఊర చెరువు వద్ద ప్రస్తుత పరిస్థితి

ఊతమివ్వక ఉరి!

అంతులేని నిర్లక్ష్యం.. పేట ఊర చెరువుకు శాపం

నాడు సర్వాంగ సుందరం.. నేడు దుర్గంధ భరితం

- గత ప్రభుత్వంలోనే దాదాపు 80శాతానికి పైగా పనులు పూర్తి
- రెండేళ్లలో మరో రాయి వేయని కూటమి ప్రభుత్వం
- పనులు సాగక కంపచెట్లు, పిచ్చి మొక్కలతో అధ్వానంగా పరిసరాలు

జగ్గయ్యపేట అర్బన్: జిల్లాలోనే మేటి పర్యాటక కేంద్రంగా రూపొందించాలనుకున్న జగ్గయ్యపేట ఊర చెరువు ప్రాజెక్టు అర్ధాంతరంగా ఆగిపోయింది. పేట ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసేందుకు సుమారు రూ. 10కోట్ల వ్యయంతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముందడుగు వేసింది. దాదాపు 80శాతం పనులు పూర్తి చేసింది. అయితే ఆ తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో దానిని పట్టించుకునే నాథుడు లేక కంపచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగిపోయి అధ్వానంగా మారిపోయింది.

ఇదీ పరిస్థితి..

జగ్గయ్యపేట పట్టణ నడిబొడ్డున సుమారు 200 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువంతా తూటికాడతో నిండిపోయి, ఆక్రమణలకు గురై భవిష్యత్తులో కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. దీంతో చెరువును ప్రక్షాళన చేయాలనే తలంపుతో చెరువు నీటిని శుభ్రపరచడంతో పాటు ఒక సుందర వనంలా తీర్చిదిద్దాలని.. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మూడేళ్ల క్రితం ఊర చెరువును సుమారు రూ. 10 కోట్లతో ప్రణాళికను రూపొందించి పనులను ప్రారంభించింది. ప్రభుత్వ సహకారంతో పాటు దాతలు, పట్టణ సమీపంలో ఉన్న వివిధ కర్మాగారాల యాజమాన్యాలూ తలో చేయి వేయడంతో సుందరీకరణ పనులు శరవేగంగా సాగాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్, మల్కం చెరువు, ఖమ్మం లకారం చెరువు మాదిరిగా పేట చెరువును అభివృద్ధి చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా ముందుకు సాగుతూ పనులను చేపట్టారు.

మూడు దశల్లో..

మూడు దశలుగా పనులు విభజించి, ఫేస్-1లో కొత్త రైతుబజారు వద్ద నుంచి కట్టమీద ఆంజనేయస్వామి గుడి వరకు, ఫేస్-2లో కొత్త రైతు బజారు నుంచి కృష్ణుడు గుడి వరకు, ఫేస్-3లో కృష్ణుడు గుడి నుంచి కట్టమీద ఆంజనేయస్వామి గుడి వరకు అభివృద్ధి చేయాలని ప్రణాళిక చేశారు. ముందుగా ఎర్రకాలువ, వేపలవాగు ద్వారా కలుషితమైన నీరు చెరువులోకి సరాసరి చేరకుండా ప్రత్యేక మార్గం గుండా ఒకచోట చేర్చి ఫిల్టర్ చేసిన తరువాత చెరువులోకి వెళ్లే విధంగా ఏర్పాటు చేశారు. వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసి చెరువులోని నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా ప్రణాళికను రూపొందించారు. అందులో భాగంగా ఇప్పటికే రూ. 5కోట్లతో చెరువు చుట్టూ రివిటింగ్, ఫెన్సింగ్, కాంపౌండ్ వాల్, వాకింగ్ ట్రాక్, గ్రీనరీ వంటి 80 శాతం పనులు పూర్తయ్యాయి. చెరువు నాలుగు వైపులా రోడ్ల అభివృద్ధి, వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్స్, చిల్డ్రన్ ప్లే గ్రౌండ్, గ్రీనరీ, ఫ్లవర్ గార్డెన్, బోట్ షికారు, లైటింగ్, మ్యూజికల్ వాటర్ ఫౌంటెయిన్స్, హెల్త్ వాక్‌గ్రౌండ్, స్నాక్ కౌంటర్ తదితర పనులు చేయాల్సి ఉంది. భవిష్యత్‌లో కేబుల్ బ్రిడ్జి, రోప్‌వే వంటి ఏర్పాట్లు కూడా చేయాలని ప్రణాళిక రచించారు.

ప్రస్తుతం అధ్వానం..

చెరువు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతూ వస్తున్న సమయంలో ఎన్నికలు రావడం.. ఫలితాల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ ప్రాజెక్టు అటకెక్కింది. ఈ రెండేళ్ల కాలంలో కేవలం సిమెంట్ బల్లలు మినహా చేసింది ఏమీ లేదు. దీంతో చెరువు మళ్లీ కంపుకొడుతోంది. కంపచెట్లు విపరీతంగా పెరిగిపోయాయి. కనీసం వాకర్స్ కోసం కూడా ఏర్పాట్లు చేయకుండా.. చెరువుకు తాళాలు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా కూటమి ప్రజాప్రతినిధులు పట్టించుకొని ప్రాజెక్టు పనులు మళ్లీ ప్రారంభించాలని పేట వాసులు కోరుతున్నారు.

రూపు రేఖలు లేవు..

నాడు అందంగా తీర్చిదిద్దిన చెరువు పరిసరాలు రూపురేఖలు కోల్పోయాయి. గ్రీనరీ మొత్తం ఎండిపోయింది. పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. బయట నుంచి లోపలకు వెళ్లే వేపల వాగు, ఎర్రకాలువల నీరంతా గుర్రపుడెక్కతో నిండిపోయి మురుగు కంపు కొడుతూ ఉంది. స్థానిక ప్రజాప్రతినిధులు దీనిని పట్టించుకోవాలి.
– ఉప్పెల్లి ప్రసన్నకుమార్, జగ్గయ్యపేట

త్వరలో పూర్తి చేస్తాం..

జగ్గయ్యపేటకు మణిహారంగా రూపొందుతున్న పర్యాటక కేంద్రమైన చెరువు అభివృద్ధి ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో అశ్రద్ధ చేసే ప్రసక్తి లేదు. మునిసిపాలిటీ ప్రతిష్టను పెంచే ఈ డ్రీమ్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి కావాల్సిన నిధులు ఎమ్మెల్యే తాతయ్య సహకారంతో తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం.
– రంగాపురం రాఘవేంద్ర, మునిసిపల్ చైర్మన్

చెరువు వద్ద విరిగిపడిన లైట్ పోల్

ఒకే సమస్యపై ఏడాదిగా 30 అర్జీలు

ఏమాత్రం చలనం లేని అధికారులు

కోడూరు: దివిసీమలోని తీరప్రాంత రైతులను వేధిస్తున్న ఒకే సమస్యపై ఏడాదిలో 30 అర్జీలు ఇచ్చినా పరిష్కారం కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది. మండలంలోని ఇరాలి గ్రామ సమీపంలో రత్నకోడు (తాలేరు) మేజరు డ్రెయిన్‌లో నుంచి న్యూ ఇరాలి డ్రెయిన్‌లోకి ఆక్వా సాగుదారులు వేసిన అక్రమ తూముల ద్వారా ఉప్పునీరు చేరడంతో ఇరాలి, రామకృష్ణాపురం, కోడూరు గ్రామాల పరిధిలోని సుమారు 1,500 ఎకరాల వ్యవసాయ భూములు ముంపుబారిన పడి పంట రైతుల చేతుల కొచ్చే పరిస్థితి లేదు. అక్రమ తూములను తొలగించాలని బాధిత రైతులు ఏడాదిగా జిల్లా కలెక్టర్‌కు పీజీఆర్ఎస్‌లో 20 అర్జీలు, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు ఎనిమిది అర్జీలు, కోడూరు తహసీల్దార్‌కు రెండు అర్జీలు చొప్పున అందించారు. ఒకే సమస్యపై రైతులు ఇప్పటి వరకు 30 అర్జీలు సమర్పించినప్పటికీ పరిష్కారం మాత్రం లభించలేదు. తాజాగా గురువారం కోడూరులో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో రైతులు, రైతు సంఘం నేతలు ఇదే సమస్యపై మరోసారి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని బుద్ధప్రసాద్ డ్రెయినేజీ అధికారులను ఆదేశించారు.

29న పరిశీలన..

దీనిపై డ్రెయినేజీ ఏఈ కీరం మాట్లాడుతూ సమస్యపై క్షేత్రస్థాయి పరిశీలనకు కలెక్టర్ ప్రత్యేక కమిటీని నియమించారని, ఈ నెల 29న బందరు ఆర్డీవో, డీఆర్వో, ఇరిగేషన్, డ్రెయినేజీ శాఖల ఉన్నతాధికారులు పరిశీలనకు వస్తారని చెప్పారు.

ఎమ్మెల్యేకు అర్జీ ఇస్తున్న రైతులు, రైతు సంఘం నేతలు

టీడీపీ నేతల వీరంగం

చక్రవర్తికి అండగా నిలిచిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు

కార్యకర్తలను ఈడ్చి పారేస్తున్న పోలీసులు

- పరాకాష్టకు చేరిన కవ్వింపు చర్యలు
- కానూరులో మాజీ సర్పంచి విగ్రహం పక్కనే టీడీపీ జెండా దిమ్మె ఏర్పాటు
- వైఎస్సార్ సీపీ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తిపై కక్ష సాధింపు
- పోలీసుల అండతో రెచ్చిపోయిన టీడీపీ మూకలు.. ప్రతిఘటించిన వైఎస్సార్ సీపీ శ్రేణులు
- వైఎస్సార్ సీపీ నేతలపై అక్రమ కేసులు

పెనమలూరు: పెనమలూరు నియోజకవర్గంలో గత కొద్ది రోజులుగా టీడీపీ నేతలు చేస్తున్న కవ్వింపు చర్యలు పరాకాష్టకు చేరుకున్నాయి. పోలీసుల అండతో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తిపై కక్ష సాధింపు చర్యలకు దిగారు. పెద్ద సంఖ్యలో వచ్చిన పోలీసులు చక్రవర్తిని అదుపులోకి తీసుకుని బలవంతంగా వాహనంలో తరలించి కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. కానూరు మాజీ సర్పంచి చక్రవర్తి తాత దేవభక్తుని వెంకటేశ్వరరావు విగ్రహం చాలా కాలంగా స్థానిక డీఎన్ఆర్ కాలనీ వద్ద ఉంది. రోడ్డు విస్తరణ సందర్భంగా ఆ విగ్రహాన్ని తొలగించారు. రోడ్డు పనులు పూర్తి కావటంతో తిరిగి విగ్రహం ప్రతిష్ఠించారు. విగ్రహం పక్కనే టీడీపీ జెండా దిమ్మె పెట్టడంతో వివాదం తలెత్తింది.

టీడీపీ నేతల సవాళ్లు..

కొందరు అనుచరులతో పోరంకి నుంచి ర్యాలీగా కానూరు వచ్చిన ఎమ్మెల్యే బోడెప్రసాద్ టీడీపీ జెండా దిమ్మె విషయమై చక్రవర్తికి సవాల్ చేశారు. అంతుచూడమని టీడీపీ కార్యకర్తలకు చెబితే చక్రవర్తిని రోడ్డు మీదకు ఈడ్చి కొడతారని, భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడితే గుడ్లలు ఊడదీసి రోడ్డుపై నిలబెడతానని హెచ్చరించారు. సమాచారం తెలుసుకున్న చక్రవర్తి ఇంటి నుంచి బయటకు రాగానే పెద్ద సంఖ్యలో పోలీసులు మోహరించారు. టీడీపీ నేతలకు అండగా నిలిచి నడి రోడ్డుపై చక్రవర్తిని నిర్బంధించారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ వైఎస్సార్ సీపీ శ్రేణులపై విరుచుకుపడ్డారు. అయితే కార్యకర్తలు చక్రవర్తికి అండగా నిలిచి ప్రతిఘటించారు. పోలీసుల జులుం నశించాలంటూ నినాదాలు చేశారు. పోలీసుల ఏక పక్ష వైఖరి పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేవభక్తుని వెంకటేశ్వరరావు విగ్రహం పక్కనే టీడీపీ దిమ్మె

ప్రత్యేక పోలీస్ ఫోర్స్ వచ్చి కార్యకర్తలపై దాడులు చేశారు. కార్యకర్తలను ఈడ్చుకు వెళ్లి వాహనంలో పడేశారు. చక్రవర్తి నిరసన తెలిపి రోడ్డు పై బైఠాయించారు. ఈ క్రమంలో అరగంట పాటు పోలీసులకు వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు మధ్య పెనుగులాట జరిగింది. పోలీసులు బలవంతంగా చక్రవర్తిని, నేతలను వాహనంలో ఎక్కించి నందివాడ పీఎస్‌కు తీసుకువెళ్లారు.

దౌర్జన్యాలు ఇక సాగనివ్వం..

తన తాత దేవభక్తుని వెంకటేశ్వరరావు పేదలకు స్థలాలు ఇచ్చి దాన ధర్మాలు చేశారని దేవభక్తుని చక్రవర్తి చెప్పారు. పేదలు అభిమానంతో చాలా ఏళ్ల క్రితమే విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. రోడ్డు విస్తరణకు తాను సహకరించి విగ్రహం తొలగించి ఇప్పుడు విగ్రహం ప్రతిష్ఠించానన్నారు. దీనిని ఎమ్మెల్యే తట్టుకోలేక పోయాడన్నారు. ఇకపై ఎమ్మెల్యే గుట్టు విప్పుతానని, ఎమ్మెల్యే అసలు రంగు బట్టబయలు చేస్తానని మండిపడ్డారు. మాజీ సర్పంచి దేవభక్తుని సుబ్బారావు మాట్లాడుతూ గ్రామాల్లో బోడెప్రసాద్ ఉన్మాద చర్యలు సరికాదన్నారు. 40 మంది పేదల ఇళ్లు కూల్చి రోడ్డుకు అడ్డంగా ఎన్టీఆర్ విగ్రహం ఎలా పెట్టావని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. వారికి నచ్చినట్టు చేయడానికి రోడ్డు అతడి తాత సొత్తా అని నిలదీశారు. వైఎస్సార్ సీపీ నేతలు 13మందిపై పోలీసులు అక్రమ కేసు నమోదు చేశారు. చక్రవర్తితో పాటు మండూరు కోటేశ్వరరావు, గుడికందుల శివకోటి, మాదుశ్రీహరిరాణి, బ్రహ్మనాయక్, అరవింద్, ఫరూక్, ఇంతియాజ్, సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

దుఃఖ దినాలు.. భక్తితప్త హృదయాలు

నేడు మొహర్రం సందర్భంగా కోనేరు సెంటర్లో చెస్ట్ బీటింగ్

మచిలీపట్నంటౌన్: ముస్లింలు గత 10 రోజులుగా దుఃఖ దినాలను పాటిస్తున్నారు. సత్యం కోసం ప్రాణాలు అర్పించిన మహ్మద్ ప్రవక్త మనవడు ఇమామ్ హుస్సేన్ ఆయన అనుచరులు 72 మంది వీరమరణం పొందడాన్ని స్మరించుకుంటూ ముఖ్యంగా షియా ముస్లింలు ఈ దుఃఖ దినాలను పాటిస్తున్నారు. సత్యం, న్యాయం, మానవత్వ పరిరక్షణ కోసం ఇమామ్ హుస్సేన్ ఆధ్వర్యంలో అధర్మ పాలకుడు ఎజిత్‌తో పవిత్ర యుద్ధం చేశారు. ఈ యుద్ధంలో వారు వీరమరణం పొందడంతో ముస్లింలు వారిని స్మరించుకుంటూ ఈ దుఃఖ దినాలను పాటిస్తున్నారు. 11వ రోజు అయిన శుక్రవారం మొహర్రం సందర్భంగా నగరంలోని వందలాది మంది ముస్లింలు స్థానిక కోనేరు సెంటర్‌కు చేరుకుని రుధిర తర్పణం (చెస్ట్ బీటింగ్) చేయనున్నారు.

దుఃఖ దినాల్లో ఇలా..

దుఃఖ దినాల్లో భాగంగా 3, 5, 7, 9 రోజుల్లో ముస్లింలు వారి ప్రాంతాల్లోని పంజాల వద్ద నిప్పుల గుండాలను తొక్కారు. మూడో రోజు నుంచి పీర్లను ఊరేగించారు. స్థానిక ఇనుగుదురుపేటలోని వంకాయల పంజాలో తొమ్మిదో రోజు అయిన బుధవారం రాత్రి బీరకాయకు తిరగలిని, సొరకాయకు 10 కిలోల బరువు ఉన్న రాయిని, వంకాయకు నీటితో ఉన్న చెంబును వేలాడదీశారు. దీనిని తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పదో రోజైన గురువారం ఇనుకుదురుపేటలోని భారీ ఇమాం పంజా వద్ద పీర్లను బయటకు తీశారు. వైఎస్సార్ సీపీ నియోజవర్గ ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్ దాదా, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ షేక్ అచ్చెబా, మాజీ కార్పొరేటర్ మీరు అస్గర్ అలీ, మాజీ కౌన్సిలర్ శీలం బాబ్జీ, వైఎస్సార్ సీపీ నగర ఉపాధ్యక్షుడు షేక్ మహమ్మద్ సాహెబ్ హాజరయ్యారు.

పీర్లను ఊరేగిస్తున్న చాకిరేవుపాలెం పంజా ముస్లింలు

రేపు ఎంఎస్ఎంఈ మహోత్సవ్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): అంతర్జాతీయ ఎంఎస్ఎంఈ దినోత్సవం సందర్భంగా ఈ నెల 27వ తేదీన ఎనికేపాడులోని ఆర్‌టీఐ హెచ్‌లో ఎంఎస్ఎంఈ ఉత్సవ్-2026ను నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. అదే రోజున యువతకు మెగా మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ గురువారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో ఆర్‌టీఐహెచ్-విజయవాడ సీఈవో జి.కృష్ణన్, ఏపీ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.దుర్గాప్రసాద్, జేఆర్‌డీ టాటా ఐలా చైర్మన్ టి.వినోద్ బాబు, ప్రకాస్ స్పెక్ట్రో కాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ టి.పార్థసారథి, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధుతో కలిసి ఎంఎస్ఎంఈ మహోత్సవ్ పోస్టర్ ఆవిష్కరించారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) రాష్ట్ర, దేశ ఆర్థికాభివృద్ధికి కీలకమైన శక్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెవిఫ్‌సి మేడ మీద, సూర్యప్రకాశ్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ : 0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రవణ్ కుమార్ (వీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 8121765159
ఆస్తి తనిఖీ కొరకు : 8332835007

Appendix - IV-A
[See Proviso to Rule 8 (6) R/w Rule 9 (1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 (6)కు రూల్ 9 (1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్స్) వారికి ఋణగ్రహీతలు : 1) శ్రీమతి బొర్రా గుణసుందరి, భర్త: వెంకట సోమశేఖర్, 2) శ్రీ బొర్రా వెంకట సోమశేఖర్, తండ్రి : నాగేశ్వరరావు, డోర్ నెం. 26-89/1, 2వ క్రాస్ రోడ్డు, కబేళా సెంటర్, విద్యాధరపురం, విజయవాడ - 520012. వారు **డిమాండ్ నోటీసు తేది : 31-05-2025** ప్రకారం **తేది : 31-05-2025** నాటికి చెల్లించవలసిన బకాయి **మొత్తము రూ. 67,98,333/-** (అక్షరాలా అరవై ఏడు లక్షల తొంభై ఎనిమిది వేల మూడు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) + **తేది. 01-06-2025** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్‌లు మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో లేసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే **భౌతిక స్వాధీనత** పరచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది""మరియు రికార్డ్స్ లేకుండా"** పద్ధతిపై **తేది : 30-07-2026**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా సూచించడమైనది.

షెడ్యూల్ ఆస్తి వివరములు : శ్రీమతి బొర్ర గుణసుందరి, భర్త: వెంకట సోమ శేఖర్ గారి పేరిట కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రీ పరిధిలోని విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయతీ, గొల్లపూడి గ్రామం, వార్డు నెం. 23-60 సమీపంలో, ఆర్.ఎస్.నెం. 408/6లో ఉన్న 117 చదరపు గజాలు లేదా 97.82 చదరపు మీటర్ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలం మరియు దానిపై నిర్మించబడిన జి+3 ఆర్‌సిసి భవనం ఇది ప్రతి అంతస్తులోనూ 665 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగినది. ఇది ఎస్.ఆర్.ఓ. ఇబ్రహీంపట్నం వద్ద 26.05.2008న నమోదైన రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ నెం. 2756/2008 ద్వారా సంక్రమించింది. **సరిహద్దులు : తూర్పు :** దాడి గిరిజ గారి ఆస్తి, **దక్షిణం :** రోడ్డు, **పడమర :** కొలుసు వీరాంజనేయులు గారి ఆస్తి, **ఉత్తరం :** జి. తిరుమలరావు గారి ఆస్తి.

రిజర్వు ధర : రూ. 67,00,000/- ధరావత్తు : రూ. 6,70,000/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-

ఇ-వేలం తేది : 30-07-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు.

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది : 26-06-2026 నుండి 29-07-2026 వరకు ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :

1) అమ్మకం యొక్క సవిరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజ